# కొంపలంటుకున్నాయి



**"ఓ లక్ష్మీ!** కొంపల్తగలడిపోతున్నాయే! అయ్యమ్మో పుగ నేసిపోతన్నాదే. లగెత్తు లగెత్తయే!'' అంటా సేతికాడ పని ఒగ్గేసి లగెత్తుకుపోనాది సింవాచలం.

ఎనకాతలే ఎర్రిబుర్లి పోనాది లబోదిబోమంటా. నామా పని ఒగ్గేసి బేరోడ్డు మీనకి లగెట్టి సూసా. వల్లగా సవుద్రం నాగే లెగిసిపోతాంది పుగ. నా గుండె కాయ ఆగిపోనాది. పానాలే పోనాయి.

''ఓరి గుంటలూ, నెగండిరా! ఓల్టర్ అంటుకు పోనాదిరా!'' అని అరుస్తానే సేతిలో గమేలా రోడ్డు కొసాకి ఇసిరేసి, ఏం సేశానో, ఏమో. సిటికెలో సిసట్టోర్ ఎల్లి పడిపోనాను.

* * *

అంతా అయిపోనాది.

''ఓస్, పోనీరా, అప్పల్సామి! ఇల్లిన్ని కొంప లంటుకుపోనాయి. మావంతా సీనాగ ఏడస్తన్నామా? మగపురుషుడివి, మళ్లీ గుడిసి నెగెయ్యకపోతా వేంటిరా?'' అంటన్నాడు సింగితాత.

నా బాద ఇల్లు కాలిపోనాదని కాదని ఈడికేం తెల్సు?

కొంపతో—నా ఆసెలు, పేసం అన్నీ కాలిపోనాయి గందా!

* * *

అగ్గిలో బుగ్గి అయిపోయిన కొంప దెయ్యం నాగుంది. మూసేవోళ్లు ఒవల్లూ లేక సిన్న గుంటడిగా ఈ ఊరొచ్చేసినాను. ఆకాడనించీ సింగి తాతే ఆదుకునీవోడు. దయిర్నం సెప్పి, సేపలు పట్టడం, వలెయ్యడం అన్నీ దగ్గిరుండి నేర్పీవోడు.

ఆడి కొంపా లగలడిపోనాది. పంలో ఆర్పేసినారు. సగం నుస్సై పోయిన సింగితాత ఇల్లు సిత్రంగా అల్లంత దూరాన్న ఉంది. ముసిలోడికీ కష్టమే మరి.

* * *

రావులు ఇల్లు కూడా అగ్గి దేవుడు తినీశాడు. ఆడూ తసతోనే సేపలు పట్టేవోడు. అట్టాగే బతికినా డింత దాకా తను. కాని, ఆడ దొంగ గడివారాలూ, మందూ